విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా వెనకాడం




**మన వార్త** ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చు అయిన వెనకాడమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ, విద్యా కమిషన్?పై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కేకే, విశ్రాంత ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు. పాఠశాల విద్యలో లోపాలు, తీసుకురావాల్సిన సంస్కరణలపై ప్రధానంగా చర్చించారు.పలు దేశాలు, పలు రాష్ట్రాల్లోని విద్యా విధానాలను ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. పరీక్షల విధానం, విద్యా ప్రమాణాల పెంపుపై జయప్రకాష్ నారాయణ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ రూపొందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యంగా పాలసీ ఉండాలని అధికారులకు సూచించారు.మంచి పాలసీ రూపాకల్పన కోసం ఎంత ఖర్చు అయినా వెనకాడబోమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులపై వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి.. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేలా సమగ్ర విధానం పత్రం రూపొందించాలని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలంగా ఉంటుందని అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణిస్తారన్నారు.

## నాగంపేట లో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర




**జమ్మికుంట, ఏప్రిల్ 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం నాగపేట గ్రామాలు లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ మొలుగురి సదయ్య ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టారు.మండల అధ్యక్షుడు పర్శరాములు,నాయకులు పాల్గొన్నారు.రాజ్యాంగాన్ని రక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి అశోక్, జెపాన్, రామస్వామి, తిరుపతి శ్రీనివాస్, దొగ్గల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పాలకవర్గ కమిటీని ఏర్పాటు..

-ఆలయ నూతన చైర్మన్ గా ఇంగిలి రామారావు నియామకం...



**ఇల్లందకుంట,ఏప్రిల్ 4(మనవార్త)** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంటలో మూడేళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పాలకవర్గ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆలయ నూతన చైర్మన్ గా ఇంగిలి రామారావు ను నియమిస్తున్నట్లు ప్రకటన చేశారు.అదేవిదంగా 14 మంది డైరక్టర్లుగా కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇంగిలి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద రామాలయంగా పేరొందిన ఇల్లందకుంటకు ఘనమైన చరిత్ర ఉంది.అపర భద్రాద్రిగా పేరొందిన రామాలయంలో బ్రహ్మోత్సవాలకు ముందు ఈ కమిటీ ప్రకటన వల్ల నూతన ఉత్సాహాన్ని నింపారు అన్నారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## భూ నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు
# నియామక పత్రాలు




**మన వార్త** యాదాద్రి భూ నిర్వాసితులకు నిర్వాసితుల కోటాలో ప్రభుత్వాలు ఇచ్చారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. టీజీపీఎస్ సీ దారా ఎంపికైన 112 మంది డివిజనల్ అకౌంట్ ఆఫీసర్లకు ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు భట్టి.ప్రజా ప్రభుత్వంలో నియామకాలు చేపడుతున్నామన్నారు భట్టి విక్రమార్క. నిరుద్యోగ యువతకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉద్యోగాలు పొందలేని వారికి రాజీవ్ యువ వికాసంతో ఉపాధి దొరుకుతుందన్నారు. మొదటి సారి యువత ఉపాధికి రూ. 9వేల కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఏడాదిలో 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు భట్టి.గత ప్రభుత్వం నిర్వాసితులు ముసలివాళ్లు అయినా ఉద్యోగాలివ్వలేదన్నారు. ప్రపంచ స్థాయి సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు ఆకర్షించి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.. ఫ్యూచర్ సిటీతో పెట్టుబడులు మరిన్ని పెరిగే అవకాశం భట్టి విక్రమార్కా ఉందన్నారు.

## రాయపర్తి ఎస్బీఐ బ్యాంకుకి తాళం..




**మన వార్త** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లో ఎస్బీఐ బ్యాంకు ముందు బైఠాయించిన బాధితులు. గత సంవత్సరం నవంబర్ 18 వ తేదిన మండలంలోని ఎస్బీఐ బ్యాంకు లో అంతర్రాష్ట్ర ముఠా మహారాష్ట్ర, యూపీ కి చెందిన వారు భారీ చోరికి పాల్పడ్డారు.చోరీ జరిగి 6నెలలు గడుస్తున్నప్పటికీ బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బంగారం తాకట్టు పెట్టిన బాధితులకు స్పష్టమైన సమాధానం చెప్పకుండా అధికారులు కాలం వెళ్ళదీస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.భాదితులు మార్చి 5వ తేదీన బ్యాంకు ముందు ఆందోళన చేయగా బ్యాంకు మేనేజర్ రీజనల్ మేనేజర్ తో ఫోనులో మాట్లాడారు.ఏప్రిల్ 4వ తేదీన రీజనల్ మేనేజర్ బ్యాంకు కి వస్తారు ఆ రోజు రండి అని భాదితులకి మేనేజర్ నచ్చజెప్పి పంపిస్తారు. బాధితులు శుక్రవారం రోజు బ్యాంకు కి చేరుకొని మేనేజర్ తో మాట్లాడారు. మేనేజర్ మళ్ళీ ఏప్రిల్ 7 వ తేదీన రండి అని సమాధానం ఇవ్వగా బ్యాంకు కి తాళం వేసి బ్యాంకు ముందు బైఠాయించారు.

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే



**మన వార్త** భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతను స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేసి రక్షించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా పార్టీకి చెందిన నేతలంతా భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో ఒకరు ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం ఆయన్ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణలోని ఆ జిల్లాలకు బిగ్ అలర్ట్
## మరో రెండ్రోజులు భారీ వర్ష సూచన



తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. గురువారం మధ్యాహ్నం నుంచి పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పలు ప్రాంతాల్లో చేతికొచ్చిన రైతుల పంట దెబ్బతింది. కల్లాల్లో ఉన్న మిర్చి, ఇతర పంటలు వర్షంపాలు కావడంతో రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలోనూ వర్షం దంచికొట్టింది.భారీ వర్షం కారణంగా నగరంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఖైరతాబాద్, ఆనందనగర్, దిల్ సుఖ్ నగర్, రామ్ నగర్ లలో పలు చోట్ల చెట్లు కూలాయి. కొన్నిచోట్ల వాహనాలపై కూడా చెట్లు కూలి పలువురికి గాయాలయ్యాయి. మలక్ పేట్ ఆర్ యూబీ నడుములోతు నీటిలో నిండింది. దీంతో పలు వాహనాలు వరదలో చిక్కుకున్నాయి. అయితే, గురువారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు వర్షం కురియడంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేశారు. ఇదిలాఉంటే.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో నిన్న కురిసిన వర్షంకు పిడుగులు పడి, గోడలు కూలి ఐదుగురు చనిపోయారు.ఉరితల ఆవర్తనం ప్రభావంతో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేఫథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ లో మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు ఉష్ణోగ్రతలు 4డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉంది. పిడుగులు పడే సమయంలో కరెంట్ పోల్స్ కి దూరంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

## సీతారాముల కళ్యాణం నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



**వేములవాడ , ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఘనంగా జరుగుతుంది. శ్రీరామనవరాత్రి ఉత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మీ సమేత అనంతపద్మనాభ స్వామివారికి పంచోపనిషద్ ద్వారా మహాభిషేక పూజ, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజ, పుణ్యావచనం అంకురార్పణ యాగశాల ప్రవేశం, మూలమంత్ర హవనం కార్యక్రమాలు చేసినట్లు అర్చకులు తెలిపారు.

## రాజన్న ను దర్శించుకున్న అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి



**-శ్రీ శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వామి..**
**వేములవాడ , ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం పీఠాధిపతికి స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు పాదపూజ చేసి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు ఇతర ఉద్యోగులు ఉన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్



**నార్సింగి,మన వార్త ప్రతినిధి నరేందర్, ఏప్రిల్ 4**
నిరుపేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గతంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తప్ప డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎక్కడ రాలేవని మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే పేద ప్రజలకు ఇండ్లను నిర్మించడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించిన ఆయన ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు, షేర్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్, ర్యాలీ నిర్వహించారు, సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ కు స్థానిక తహశీల్దార్ కరీం పుష్పగుచ్చం అందజేసే స్వాగతం పలికారూ, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ను స్థానిక నాయకులు అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు, గ్రామంలోని పలు సమస్యలపై ఆయనకు ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ వినతిపత్రం అందజేశారు,అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్ర మొత్తం ఆగమైపోయిందని పేదల కోసం పంపిణీ చేసే దొడ్డు బియ్యం పూర్తిగా పురుగులు పట్టిన బియ్యం పంపిణీ చేశారని, ఆర్థికంగా ఉన్నవారు ఏ బియ్యమైతే తింటున్నారో పేదవారు కూడా అదే బియ్యం తినాలని దృఢ సంకల్పంతోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు, మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేట మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని భవిష్యత్ తరాలు బాగుండాలని ఉద్దేశంతో ఈ పాఠశాల నిర్మాణం చేపడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షేక్ కరీం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, చందు యాదవ్, చిన్న శంకరంపేట మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు తాళ్ల కృష్ణ గౌడ్, రాజిరెడ్డి, మాజీ టెలికం బోర్డు మెంబర్ అంచనూరి రాజేష్, మాజీ ఉపసర్పంచ్ చెప్యాల బాలాజీ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మి నర్సింలు, శ్రీరామ్ భరత్,రుక్మొద్దీన్, బిక్షపతి, పెంటయ్య యాదవ్, ఏ ఏ పి స్వప్న, వెంకట్ గౌడ్,చిన్న బాబు,భాను ప్రసాద్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**-అలరించిన విద్యార్థుల సందేశాత్మక కళా ప్రదర్శనలు..**
**-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**వేములవాడ, ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించాలని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని చెప్తున్నారు. గురుకులాల్లో డైట్ చార్జీలు కూడా పెంచామన్నారు. పదవ తరగతి లో 10 కి 10 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్రమంతటా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను తెలిపేలా సీఎం రేవంత్ రెడ్డి సన్మానం చేస్తారని తెలిపారు.. భవిష్యత్ లో పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న అండగా ఉంటామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేలా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థికి మెరుగైన భవిష్యత్తు అందించే భరోసా మాది అనేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సందేశాత్మక కళా ప్రదర్శన చేసిన విధ్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాలకు 100 శాతం హాజరైన విద్యార్థులకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి భూక్యా బన్నాజీ, ఎంపిడిఓ మల్హోత్రా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఉన్నారు.

## మా పొట్టలు కొట్టే కార్పొరేషన్ మాకొద్దు అని కదం తొక్కిన వ్యవసాయ కూలీలు




**-సుజాతనగర్ సెంటర్లో భారీ ర్యాలీ నిరసన..**
**-సుప్రీంకోర్టు వారికి వెళ్లేసరే కార్పొరేషన్ ఆపుతాం కున్సోతూ ధర్మ...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 4(మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలని కార్పొరేషన్ విలీన వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్లో భారీ ర్యాలీ నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభలో కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన పోరాట కన్వీనర్ కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ మండలంలోని ఏడు గ్రామపంచాయతీని కార్పొరేషన్ లో విలీనం అని వ్యతిరేకిస్తూ సుజాతనగర్ ఏడు గ్రామ పంచాయతీలు సుజాతనగర్ నాయకులగూడెం లక్ష్మీదేవిపల్లి కోమటిపల్లి నిమ్మలగూడెం మంగపేట నర్సింగ్ సాగర్ పంచాయతీల నుండి వ్యవసాయ కూలీలు కదం తొక్కి మా పొట్టల కొట్టొద్దు మా జీవితాల్ని ఆగం చేయొద్దు అంటూ ఈ రోజున పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలు మండల కేంద్రానికి భారీ ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీలో కార్పొరేషన్ బిల్లును ఆమోదింప చేస్తూ మరి మంత్రులకు ధన్యవాదాలు చెప్పే కార్యక్రమం చేసినారు ఏడు గ్రామపంచాయతీలు తో సుమారు 5000 మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని ఈ యొక్క వ్యవసాయ కూలీలకు 100 రోజుల పని ఆధారంగా పనిచేస్తున్నారని ఈ కార్పొరేషన్ వల్ల వంద రోజులు పని పై పోతుందని ఇంటి పన్ను పంపు బిల్లు చెత్త పనులు పెరుగుతాయని పూర్తి గ్రామీణ ప్రాంతా వ్యవస్థగా ఉన్నటువంటి సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీని ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా అఖిలపక్ష సమావేశాలు జరుపకుండా కార్పొరేషన్ కలపటం అన్యాయమని చేతి వృత్తిదారులు చిన్న సన్నకారు రైతులు ఉన్నటువంటి సుజాతనగర్ 7 గ్రామపంచాయతీ కలపటం బాధాకరమని అదేవిధంగా ఒక పంచాయతీ మేజర్ పంచాయతీ కావాలని మేజర్ పంచాయతీ మున్సిపాలిటీ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఒకేసారి గంతు వేసి కార్పొరేషన్ చేయటం చాలా బాధాకరమని రానున్న కాలంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లిన సరే ఈ కార్పొరేషన్ ని వ్యతిరేకిస్తూ ఏడు గ్రామపంచాయతీని తిరిగి పల్లె సీమలుగా చూడాలని ఈ యొక్క పోరాటం కొనసాగిస్తామని రానున్న కాలంలో కార్పొరేషన్ వ్యతిరేకంగా అనేక పోరాటాలకు మిలిటెంట్ పోరాటాలకు కూడా సిద్ధమవుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడు గ్రామ పంచాయతీల కార్పొరేషన్ వ్యతిరేక పోరాట కో కన్వీనర్ వీర్ల రమేష్ కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ నర్రా శివరామకృష్ణ బచ్చలకూర శ్రీనివాస్ మైనేని వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ బాలు వెంకటేశ్వర్లు నల్లగొపు పుల్లయ్య చింతాల శ్రీనివాసరావు కోరుబోయిన నాగేశ్వరావు సోలం నాగరత్నమ్మ గుగులోత్ జగన్ ఆకునూరి పద్మ శ్రీధర్ రాజు కొంపెల్లి అయిలయ్య మద్దెల ప్రసాద్ లిక్కి నాగరాజు నల్లగొర్ల రమేష్ ఎల్లబోయిన బాబు బండి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన కురుమళ్ళ శంకర్ కి అభినందనలు

# తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 4 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల పరిధిలోని. జాతీయ బీసీ సంక్షేమ సంగం ఆఫీసు నందు. కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు. సత్తి నాగేశ్వరరావు. మాట్లాడుతూ. బీసీ సంఘానికి వన్నెతెచ్చిన వ్యక్తి. వెనకబడిన బీసీ కులాలను ముందుకు తీసుకువచ్చిన వ్యక్తి. నాయి బ్రాహ్మణ సంఘం లో పుట్టి. ఈ నియోజకవర్గంలో బీసీ సంఘాన్ని బలోపేతం చేయటంలో ముందుండి నడిచిన వ్యక్తి. మన కురుమేల శంకర్. అలాంటి వ్యక్తిని మన గౌరవించుకోవడంలో. మన బీసీ సామాజిక వర్గం అంతా. ఆయన ముందుని నడిపియాలని. అని ఆయన అన్నారు. తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో. ఆర్ కృష్ణయ్య అండదండలతో. ముందుకి నడుస్తున్న వ్యక్తి అట్టడుగు వర్గాల నుంచి వెనకబడిన కులాల్లో ముందుకి తీసుకుపోయే దాంట్లో ముందున్న నడిచిన వ్యక్తి మన కురుమల్లె శంకర్ ఈరోజు బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన. మన సత్తి నాగేశ్వరరావు. వారి మిత్రబృందం. చాలా సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. బీసీ సంఘం నాయకులు పుచ్చకాయల సాంబశివరావు. తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి




**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**
**వేములవాడ , ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80% వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏప్రిల్ 6న శ్రీరాం నవమి సందర్భంగా సీఎం భద్రాచలం వస్తారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన మీడియా కవరేజ్ ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.సన్న రకం బియ్యం సరఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు.నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. 3275 మెట్రిక్ టన్నుల పంపిణీ, జిల్లాలో మొత్తం 345 రేషన్ దుకాణాలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మొత్తం 1,73,578 రేషన్ కార్డులు ఉండగా, 5,02,714 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 3275 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం




**వేములవాడ , ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ పట్టణ సీనియర్ వైద్యులు డాక్టర్ మనోహర్ మరియు పాఠశాల డైరెక్టర్ ఇప్పపుల వినోద్ హాజరై పిల్లలు వారి భవిష్యత్తునకు స్కూలు నుండి మంచి పునాదిని వేసుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ స్కూల్ నుండి చదివిన విద్యార్థులు మంచి భవిష్యత్తు నకు స్కూలు నుండి మంచి పునాది వేసుకోవాలని మరియు సమాజం నందు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమమును నిర్వహించడం పట్ల కృష్ణవేణీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసినారు.

## ఓ ఆర్ ఎస్ జింక్ కార్నర్ను ప్రారంభించిన డాక్టర్ రేఖ




**నార్సింగి,మన వార్త ప్రతినిధి ,రాచర్ల** నరేందర్ ఏప్రిల్ 4నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ అండ్ జింక్ కార్నర్ ఏర్పాటు చేశారు, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ఓ ఆర్ ఎస్ జింక్ కార్నర్ ను ఏర్పాటు చేశారు, అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవికాలం లో ఎండలు తీవ్రతరం అవుతున్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు సబ్ సెంటర్లలో కూడా ఓఆర్ఎస్ జింక్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి అంగన్వాడి కేంద్రం తో పాటు ఉపాధి పనులు నిర్వహిస్తున్న ప్రాంత వాళ్లకు కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు, ప్రతిరోజూ ఒక్క లీటర్ నీటిలో ఒక %బా=బా% ప్యాకెట్ కలుపుకొని త్రాగాలని, ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే బయట తిరగాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఎండదెబ్బ తాకితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని ఆమె సూచించారు, హాస్పిటల్కి వచ్చే పేషెంట్లకు సైతం ఎండ వేడి నుండి రక్షణ కోసం ఓఆర్ఎస్ జింక్ కలిపిన నీటిని తాగించడం జరుగుతుందని, ఓఆర్ఎస్, జింక్ కలిపిన నీటిని సేవిస్తే శరీరం డిహైడ్రేషన్ కాకుండా ఉంటుందని ఓఆర్ఎస్ ప్రతి ఒక్కరు సేవించాలని ఆమె సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రేఖ, డాక్టర్ రవికుమార్, సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ కృష్ణ గౌడ్, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ ఉమారాణి, రేణుక,తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి

**రామాయంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)ఏప్రిల్ 4**

కుక్కలు దాడి చేయడంతో జింక మృతి చెందిన సంఘటన రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడవి నుంచి గ్రామ శివారులోకి వచ్చిన జింకను కుక్కలు వెంటాడి దాడి చేసి చంపేశాయి, అటవీ శాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందివ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు విచారణ చేపట్టారు,

## మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో ఎల్లయ్య



**రామాయంపేట(మన వార్తా ప్రతినిధి రాచర్ల నరేందర్)ఏప్రిల్ 4** రామాయంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య సందర్శించారు, కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు, రాజీవ్ యోవికాస దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని, దరఖాస్తు ధరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో షాజీలుద్దీన్, తో పాటు కార్యాలయ సిబ్బందికి ఆయన సూచించారు.

## కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో ఎలాంటి విభేదాలు లేవు



**- మౌటం మురళి క్రిష్ణ..**
**- కొంతమంది కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు...**
**- కుల బహిష్కరణ జరగలేదు..**

**కమలాపూర్ ఏప్రిల్ 04 (మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

కమలాపూర్ మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుండి ఎవ్వరిని కుల బహిష్కరణ ఆ సంఘ అధ్యక్షులు మౌటం మురళీకృష్ణ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సుమారు వెయ్యి మందికి పైగా సభ్యులు ఉన్నారని కులం లో ఏమైనా సమస్యలు ఉంటే కులంలోనే పరిష్కారం చేసుకుంటామని కావాలనే కొంతమంది కుల బహిష్కరణ చేశారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లో ఉన్న ఏ సభ్యుడు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరని ముదిరాజ్ కులంలో ఒకరు ఇద్దరు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ కావాలనే దుష్ప్రచారం చేశారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని ఆయన అన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి...



**శంకరపట్నం:ఎప్రిల్04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన పందుగ రమేష్(40) గురువారం రాత్రి గుండెపోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.సీడ్ మిల్లులల్లో గన్ని సంచులు కుట్టుకుంటూ ఉపాధి పొందుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజులాగే పనికి పోయి ఇంటికి వచ్చిన రమేష్ రాత్రి పడుకున్నాడు.శుక్రవారం వేకువ జామున భార్య మంజూల రమేష్ ను లేపగా ఎంతకూ లేవకపోవడంతో కేకలు వేసింది.చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూడగా మరణించి ఉన్నాడు.మృతునికి భార్య మంజూల కూతురు నవ్యశ్రీ (11) కొడుకు సాయిరాం (9) ఉన్నారు.కాగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

## మహిళ హత్య నేరస్థుడిని అరెస్టు చేసిన పోలీసులు

**జహీరాబాద్, ఏప్రిల్ 4 (మన వార్తా):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిది పస్తాపూర్ లో గత నెల 30 న జరిగిన ఓ మహిళ దారుణ హత్య కేసును ఛేదించి నేరస్తుడిని అరెస్టు చేశారు జహీరాబాద్ పోలీసులు. జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోహీర్ మండలం గొడిగార్ పల్లి నివాసి సత్యారం రమేష్ తండ్రి రవీందర్, ఝరాసంఘం మండలం చీలే మామిడి గ్రామ వాస్తవ్యురాలు అయిన మ్యాతరి లక్ష్మి గత కొంతకాలంగా పస్థాపూర్ ప్రాంతంలో సహా జీవనం గడిపేవారు. అనంతరం వారిద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చి గొడవలు పెరిగాయి. గత నెల మార్చి 31 న ఉదయం లక్ష్మి నివాసం ఉంటున్న ఇంటికి రమేష్ వెళ్లి ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. ఈ సందర్భంలో రమేష్ కళ్ళల్లో లక్ష్మి కారం చల్లగా, రమేష్ అయిదు కిలోల గ్యాస్ సిలిండర్ తో లక్ష్మిని కొట్టాడు. బలమైన గాయం కావడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. అప్పటి నుండి పరారీలో ఉన్న నేరస్తుడైన రమేష్ ఏప్రిల్ 4 ఉదయం జహీరాబాద్ బస్టాండు వద్ద ఉండి హైదరాబాద్ కు పారిపోయే ప్రయత్నం చేస్తుండగా పట్టణ సిఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, ప్రొబేషనరి ఎస్ఐ సుజిత్, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, కానిస్టేబుళ్లు ఓందేవ్, ఆనంద్ లు కలిసి నేరస్తుడిని పట్టుకుని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కళ్యాణం నిర్వహించాలి



**-అలయ ఉద్యోగుల సమావేశంలో అదేశించిన ఈఓ కె వినోద్..**

**వేములవాడ , ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరామనవరాత్రోత్సవముల సందర్భంగా తేదీ 06.4.2025 రోజున శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించుటకు ఈరోజు ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు ఆలయ ఈఓ కె వినోద్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఉద్యోగుల కు సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో కె వినోద్ మాట్లాడుతూ వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూ లైన్ లో ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు పూర్తిచేయాలి అని తెలియజేశారు,సిబ్బంది కి కేటాయించిన విధులను విజయవంతంగా నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా తేది: 06-04-2025 ఆదివారము రోజున ఉదయము గం.11.55 ని.లనుండి శ్రీసీతారామచంద్రస్వామి వారల దివ్య కళ్యాణోత్సవము (భక్తోత్సవము),తదుపరి పూర్ణాహుతిమరియు సాయంత్రము రథోత్సవము జరుగును. రాత్రి డోలోత్సవము (వసంతోత్సవము) తో కార్యక్రమం ముగుస్తుందని తెలియజేసారు. ఈ సమావేశంలో ఆలయ ఈ ఈ ,డి ఈ లు, ఏ ఈ ఓ లు ,పర్యవేక్షకులు, ఎస్పీఎఫ్ ఏ ఎస్ ఐ ,సీనియర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## పేదల కోసమే సన్న బియ్యం పథకం



**నిజాంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) ఏప్రిల్ 4:**నిరుపేద కుటుంబాలకు అండగా ఉండి ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు, నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు,జై భీమ్, జైసంవిధాన్ అభియాన్ ర్యాలీ చేపట్టారు. రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడ్డ పల్లె దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలల వ్యవధిలోనే బ్రహ్మాండమైన అభివృద్ధి సేవాసంక్షేమ కార్యక్రమాలు చేసుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పురుగులు పట్టిన బియ్యాన్ని ప్రజలకు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అది పేదల పార్టీ అని,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యాన్ని అందించాలనే కృత నిశ్చయంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని, ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. గతంలో విద్యార్థులు చదువుకోవాలంటే సిద్ధిపేట లేదా గజ్వేల్, వెళ్లే పరిస్థితి ఏర్పడిందని మన పిల్లల భవిష్యత్తు కోసం రామయంపేటలో 25 ఎకరాలలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తెచ్చుకున్నామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం 22 వేల కోట్లు రుణమాఫీ, 7000 కోట్ల రైతు భరోసా, ను రైతులకు అందించామన్నారు. మాటలలో కాకుండా చేతలలో పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మీ కుటుంబంలో కుటుంబ సభ్యుడిగా ఒక అన్నగా తమ్ముడు గా ఉంటూ అందరికీ పని చేసి పెడతానని. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి,డాక్టర్ హరిప్రియ, కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ సిద్ధిరాములు, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,పంజామహేందర్, నసిరుద్దీన్, ముత్యాల సత్యనారాయణరెడ్డి, వెంకటేష్ గౌడ్, కొమ్మాట సత్యనారాయణ, బాజా రమేష్,లింగం గౌడ్, రాజిరెడ్డి, మహేష్, లక్ష్మణ్ గౌడ్, అందే స్వామి, లస్మా గౌడ్,మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్,కాకి రాజయ్య, బోయిని చంద్రం వినోద్,రాజు నాయక్, రమేష్ సూర్య నాయక్, దేవేందర్ నాయక్,తదితరులుపాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలి..



**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్..**
**-రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి..**

**వేములవాడ , ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రేషన్ కార్డుల జారీ పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రజాపాలన, మీ సేవా, ఇతర మార్గాల ద్వారా రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన 30 వేల 977 దరఖాస్తులను ఆన్ లైన్ లో ఎంటర్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ కార్డు దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో విచారణ ప్రారంభించాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్ లకు పంపారని, మనకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులైన వారితో ముసాయిదా జాబితా రూపొందించాలని, గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు తీసుకుని వాటిని పరిష్కరించి తుది జాబితా గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకుని రేషన్ కార్డు జారీ చేయాలని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డు జారే కావద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య హక్కును కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం



**కల్వకుర్తి.ఏప్రిల్ 4 మన వార్త ప్రతినిధి**
**-మైనార్టీ నాయకులు సయ్యద్ మసూద్..**

కల్వకుర్తి పట్టణంలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది దీనికి వ్యతిరేకంగా కల్వకుర్తిలోని అన్ని మజీద్ ల నుండి ముస్లింలు వేల సంఖ్యలో మజీద్ లలో ప్రార్థన చేసి వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగాకల్వకుర్తిపట్టణంలోరాస్తారోకోలు చేయడం జరిగింది.మహబూబ్ నగర్ చౌరస్తాలోవక్ఫ్ బోర్డ్ బిల్లుకు ఆమోదం తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. బీహార్ సీఎం నితీష్ కుమార్. కేంద్ర మంత్రి చిరాగ్ పశ్వాన్.నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా భారత జనత పార్టీ ముస్లింలపై ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుందని ఇప్పుడు కొత్తగా వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టి ముస్లింలపై రుద్దడానికి చూస్తుందని త్రిపుల్ తలాక్ భార్యాభర్తలకు సంబంధించినది దీనికి ప్రభుత్వానికి ఏలాంటి సంబంధం లేదని.అయినా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేస్తుందని ఇప్పుడు కొత్తగా వక్ఫ్ బోర్డ్ బిల్లు ప్రవేశపెట్టామంటూ కొత్త నాటకమాడుతున్నారని వక్ఫ్ బోర్డ్ అంటే 1000 సంవత్సరాల నుంచి పురాతన కాలం నుంచి రాజుల కాలం నుంచి వక్ఫ్ బోర్డ్ రక్షణలో ముస్లింల పుణ్యక్షేత్రాలు. మసీదులు.దర్గా. ఈద్గాలు. ఆశుర్ ఖానాలు.స్మశాన వాటికలు. మరెన్నో ఉన్నాయని ఎలాగైతే దేవాలయ భూములు ఉంటాయో ఆ విధంగా వర్క్ బోర్డ్ భూములు ఉన్నాయని అన్ని కులాల వారికి సంబంధించిన భూములు ఉంటాయని ఏ దానిపై చట్టం తీసుకురాకుండా ప్రత్యేకంగా ముస్లింలను టార్గెట్ చేస్తూ భారతీయ జనతా పార్టీ.చంద్రబాబు నాయుడు.నితీష్ కుమార్. మరికొందరు నాయకులు ముస్లింలపై ద్వేషంతో కోపంతో ఒక వక్ఫ్ బోర్డ్ బిల్లు ప్రవేశపెట్టారని అది కూడా దొంగల మాదిరిగా రాత్రి రెండు గంటలకు ప్రవేశపెట్టడం ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్య కూలీ అని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మతలను రెచ్చ కొట్టడం కోసం ఈ బిల్లు ప్రవేశపెట్టారని ముస్లిం మైనార్టీ ఓట్లతో గెలిచిన చంద్రబాబు నాయుడు. నితీష్ కుమార్ ఇలా ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డ్ బిల్లు ప్రవేశపెట్టడంలో భాగ్యులైనరని ముస్లిం సమాజం వారిని క్షమించదని రాబోయే ఎలక్షన్లో తగిన బుద్ధి. గుణపాఠం చెప్తుందని భారత దేశ ప్రభుత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అన్ని కుల మతాలకు సమాన హక్కులు ఉన్నాయని ఎవరి మతాలను వారు స్వేచ్ఛగా ప్రచారం చేసుకోవచ్చని ఎవరి మతానికి సంబంధించిన భూములను వారు సొంతంగా వాడుకోవచ్చని ఏమైనా చేసుకోవచ్చని భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరిచారని రాజ్యాంగానికి కించపరుస్తూ రాజ్యాంగానికి విరుద్ధంగా ఈరోజు భారత జనతా పార్టీ.టిడిపి. మరి కొంతమంది నాయకులు ముస్లింలను రెచ్చగొట్టే విధంగా వక్ఫ్ బోర్డ్ బిల్లు ప్రవేశ పెట్టడం దారుణమని దీనిని భారతదేశం ముస్లిం జేఏసీ ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువులు వకీల్ మౌలానా. ఓవైస్ మౌలానా. ఆమీర్ మౌలానా. పప్పు.మక్బూల్. ఎజాజ్. ముక్తాధర్.విక్కీ దాదా. హాజీ. ఖాదర్. సోఫీ.సలాం. సోహెల్. ఆరిఫ్. అఖిల్. ఖదీర్. షారుక్ ఖాన్. అబూబకర్. కల్వకుర్తి జేఏసీ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి ఏప్రిల్ 4 మన వార్తా ప్రతినిధి.**

**-కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...**

కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్డు పనులను శుక్రవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డిలు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి పట్టణం అభివృద్ధి పథంలో నడుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జమ్మల శ్రీకాంత్, నాయకులు పాండురంగారెడ్డి, ఆంజనేయులు. శ్రీకాంత్. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి తెరుచుకొని అంగన్వాడీలు



**-అధికారులు వారించినా పట్టించుకోని టీచర్లు..**

**జహీరాబాద్, ఏప్రిల్ 4 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం లోని పలు అంగన్వాడీలు సమయానికి తెరుచుకోవడం లేదని, కొందరు అంగన్వాడీ టీచర్లు సమయ పాలన పాటించకుండా, తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న పిల్లలకు మంచి నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు, విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రజాధనం వెచ్చించి ఖర్చు చేస్తున్నప్పటికీ, ఆ ప్రణాళికలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంచనా ప్రణాళికలు విఫలమై ప్రజాదానం వృధా అవుతుందని స్థానికులు అంటున్నారు. ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న తరుణంలో భాగంగా అంగన్వాడీ పిల్లలకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ, తమ పలుకుబడిని ఉపయోగించుకొని సమయపాలన పాటించడం లేదు. ఇట్టి విషయాన్ని డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోగా, ఎన్ని సార్లు చెప్పినా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉన్నతాధికారుల సూచనలతో తగు చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. అంగన్వాడి సెంటర్ నిర్లక్ష్య నిర్వహణ ద్వారా పిల్లలు చదువుపై శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని అంగన్వాడీలను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం సభలు




**-కన్నుల వండుగగా ఫ్రీ స్కూల్ మేళ..**

**శంకరపట్నం:ఎప్రిల్ 04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు అంగన్వాడి కేంద్రంలో ఐసీడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు..సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ.. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో అంబాలపూర్ అంగన్వాడి సెంటర్-1 ముత్తారం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ సూపర్వైజర్ అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మహిళ సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ.. డిహెచ్ఈడబ్ల్యూ సేవలు, బాల్యవివాహ నిషేధ చట్టం, గృహంస చట్ట,వరకట్న నిషేధిత చట్టం,సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని మహిళలు ఆపద సమయంలో పలు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రసన,ఫ్రీ స్కూల్ మేళ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ సన,ఏఎన్ఎంలు రాణి, కనకలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు రమాదేవి,భారతమ్మ,విజయ, సుభద్ర,ఆశ కార్యకర్తలు, గర్భిణీలు,బాలింతలు, పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమలులో రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షల నేతలు

# సమన్వయంతో ముందుకు వెళ్లాలి



**-ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్...**

**వేములవాడ ఏప్రిల్ 04 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకుగాను అసెంబ్లీలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానం పార్లమెంట్లో ఆమోదం పొందాలని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని అప్పుడే బీసీ రిజర్వేషన్ బిల్లులకు చట్టబద్ధత ఏర్పడుతుందని కొన్ని పార్టీల నేతలు అంటున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లులు తోమ్మిదో షెడ్యూల్ లో బిల్లు చెర్చాలంటే , ముందుగా రాష్ట్ర గవర్నర్ ఆమోదం అవసరం అని, గతంలో తమిళనాడు బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంకై, గవర్నర్ ఆమోదంతోనే పార్లమెంటుకు పంపించారని, అలా పంపితేనే బిల్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఆమోదం లభిస్తుందని మరి కొంత మంది రాష్ట్ర పార్టీ నేతలు అంటున్నారని నరేందర్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వం ఆమోదం అవసరం లేదని ,రాష్ట్రాలకే అధికారం ఉందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు తొమ్మిదో షెడ్యూల్ తో సంబంధం లేకుండా, రిజర్వేషన్లు అమలు చేసుకునే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు ఉన్నదని మరి కొంతమంది రాష్ట్ర పార్టీల నేతలు ప్రకటనలు చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ల బిల్లులు అమలులో రాష్ట్ర ప్రభుత్వం, అఖిలపక్ష నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# నష్టపోయిన పంటను మామిడి తోటలను పరిశీలించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నిన్నటి రోజున కురిసిన అకాల వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం అతల కుతులమైన వ్యవసాయ పంటలను , మామిడి తోటలను శుక్రవారం రోజు ఉదయం ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ అకాల వర్షం కారణంగా వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి , వడ్లు నెల కోరిగాయి , మామిడితోటలో మామిడి కాయలు నెలరాలయి , దీంతో ఆ రైతులను స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఓదార్చారు. వారి పంట పొలాలను మామిడి తోటలో కలయ తిరుగుతూ పరిశీలించి ప్రభుత్వం తరపున తాను అండగా ఉంటానని ధీమాను అందిచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కలెక్టర్ హనుమంతరావుకి చరవాణి ద్వారా రైతులు ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి , నష్ట పరిహారం అందేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గురువారం రోజు కురిసిన అకాల వర్షాలకు తుర్కపల్లి మండలంలో భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. దయ్యం బండ , తుర్కపల్లి , మంచి రోని మామిళ్ల గ్రామాల్లో పంట పొలాలు , మామిడి తోటలు తీవ్ర నష్టం జరగటం బాధాకరమన్నారు. సంబంధిత అధికారులు నష్ట పోయిన పంటను అంచనా వేసి ప్రభుత్వానికి రిపోర్టు పంపించాలని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్ళి నేరస్తులను అరెస్టు చేయాలి




**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్..**

**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 04(మనవార్త ప్రతినిధి):** గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించాలని. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు తదితర అధికారులు పాల్గోన్నారు.

# కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వన్ లర్న్ ప్రాజెక్టు షో



**వేములవాడ ఏప్రిల్ 04 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు, వన్ లర్న్ ప్రాజెక్టు షో నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ ప్రధానం చేశారు చిన్నారులు ఆటలు పాటలతో అందర్నీ అలరించారు వన్ లర్న్ ప్రాజెక్టు లో భాగంగా విద్యార్థులు వివిధ ఎగ్జిబిట్లు ఏర్పాటు చేశారు ఈ ఎగ్జిబిట్లను విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు ఈ కార్యక్రమంలోభాగంగాకరస్పాండెంట్ నరాల దేవేందర్,ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపి య ఐఐటి, అబాకస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రము మెడల్స్ బహుకరణ చేశారు వన్ లర్న్ రీజినల్ మేనేజర్ రత్న జ్యోతి, వన్ లర్న్ ఎస్3 కిరణ్ విద్యార్థులకు వివిధ మెలుకువలను చదువు పట్ల విద్యార్థులు ఎలా ఉండాలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా, టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన ఏ రైతు ఆందోళన చెందొద్దు



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గురువారం రోజు జిల్లాలో కురిసిన అకాల వర్షం , ఈదురు గాలులు , వడగళ్ల వానతో నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దయ్యం బండ తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు , ఈదురు గాలులు , వడగళ్ల వానకు వరి చేనులు , మామిడి తోటలు కాయగూరల పంటలు , మిర్చి వంటి కొన్ని రకాల పంటలు వేసినందున్న చేతికి వచ్చిన పంటలు రైతులు నష్టపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని ఎకరాల పంటలు నష్టపోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన పంట పొలాలు , తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్ట పోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో , క్షేత్రస్థాయిలో పంటలను , తోటలను పరిశీలిస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నష్ట పోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యానాయక్ , హార్టికల్చర్ అధికారి సుభాషిణి , ఎంపిడిఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలం నుండి వేరే మండలానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రోజు మధ్యాహ్నం అందజా 2 గంటల సమయం లో ఇల్లంతకుంట మండలం పొత్తూరు బిక్క వాగు నుండి పెద్ద లింగాపూర్ గ్రామానికి మండల తహసీల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకొని వేరే మండలం కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను మేళ్లచెరువు తెలుగువారి పల్లి గ్రామ శివారు వద్ద పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని తో పాటు డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.డ్రైవర్ అనుగొండ మధు తండ్రి సాయిలు,వయస్సు(30) గ్రామం కాజీపూర్ కొత్తపల్లి మండలం కరీంనగర్ జిల్లా ఇసుక ట్రాక్టర్ ను అక్రమంగా వేరే ప్రాంతానికి అనుమతి లేకుండా అక్రమంగా తరలించిన ట్రాక్టర్ డ్రైవర్ ను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ట్రాక్టర్ యజమాని పోత్తూరు గ్రామానికి చెందిన పట్నం శ్రీనివాస్ పరారీలో ఉన్నాడని ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు విజ్ఞానం వైప అజ్ఞానం వైప



**-బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్...**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 04 (మన వార్త ప్రతినిధి బొంగొని రాజు):**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలకు దోషం ఉందని క్షుద్ర పూజలు నిర్వహించి మేకను బలివ్వడానికి ప్రయత్నం చేశారు.ఇట్టి విషయాన్ని ఎన్ టీవీ మీడియా వారు పసిగట్టి వెంటనే మేక బలి కార్యక్రమాన్ని ఆపడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బిటిఎఫ్ కొమ్ము రమేష్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగం ఇంత గొప్పగా అభివృద్ధి చెందిన ఈ తరుణంలో కూడా ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులే మూఢనమ్మకాలను ప్రేరేపించేలా ప్రవర్తించడం బాధాకరమైన అంశం.సమాజంలోని చదువురాని అజ్ఞానులు మూఢాచారాలను పాటిస్తూ మూఢనమ్మకాల పేరుమీద నరబలి,జంతు బలులను వ్యతిరేకించవలసిన ఉపాధ్యాయులే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనేటువంటిది విడ్డూరంగా ఉంది.ఒక ఉపాధ్యాయుడే శాస్త్ర సాంకేతిక రంగంలో మూడవ విశ్వాసాలను ప్రేరేపించే విధంగా అజ్ఞానులుగా ఉంటే ఇంకా ప్రభుత్వ పాఠశాలలో చదివే భవిష్యత్ తరాల పిల్లలకు ఏ రకమైన శాస్త్రీయ జ్ఞానాన్ని అందివ్వగలరని,ఇది ఉపాధ్యాయ వృత్తికే అవమానకరమని బహుజన టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుంది.అదేవిధంగా ఇలాంటి చర్యలకు పాల్పడిన ఉపాధ్యాయులు ఎవరైనా సరే వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులు వారిని గుర్తించి తప్పుడుగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# దళితులపై దాడి ని ఖండిస్తున్నాము

**-ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలరాజు..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 04 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

సిద్దిపేట పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం గారు 2014లో హౌసింగ్ బోర్డ్ కాలనీలో హనుమాన్ దేవాలయం నిర్మించడం జరిగింది.తన సొంత భూమి అయిన ఆరు గుంటల స్థలంలో హనుమాన్ దేవాలయం కట్టించి శాశ్వత చైర్మన్ గా భక్తుల చంద్రం గారిని కాలనీవాసులు నిర్ణయించడం జరిగింది. 2014 నుండి నేటి వరకు భక్తుల చంద్రం అయిన దళిత వ్యక్తి గుడి ఆలయానికి చైర్మన్గా ఉండరాదని ఈ కాలనీకి నీవు ఎట్లా పెత్తనం చెలాయిస్తావని 6 గుంటలు ఇచ్చిన బత్తుల చంద్రం గారినీ దేవాలయ నిర్మాణం స్థలంలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు బడా బాబులు బత్తుల చంద్రం గారి పైన దాడి చేసి దేవాలయం ముందున్నటువంటి బత్తుల చంద్రం గారి ఫోటోను , మరియు ప్లెక్సీ ,తీసివేసి దళిత సామాజిక వర్గాన్ని కించపరచి దళితుడు దేవాలయానికి చైర్మన్ గా ఉండరాదని దుర్భాషలాడి దేవాలయంలో ఉన్న ఫ్లెక్సీలు సించి వేయడం జరిగింది. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఎవరైతే బత్తుల చంద్రం గారి పైన దుర్భాషలాడి దాడి చేశారో వారిని వెంటనే శిక్షించాలని కోరుతూ లేని యెడల తెలంగాణ రాష్ట్ర పక్షాన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎలాంటి నిరసన కార్యక్రమాలకు వెనకాడమని తెలియజేస్తూ అట్టి దేవాలయ చైర్మన్గా భక్తుల చంద్రం గారిని ఇదాస్థానంలో కొనసాగిస్తూ 6 గుంటల జాగా ఇచ్చినటువంటి దళిత బిడ్డను శాశ్వత చైర్మన్ గా ప్రకటించాలని కోరుకుంటూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కి అప్పిల్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రజా సంఘాల సీనియర్ నాయకులు మంద రాజు,పసుల వెంకన్న ,జిల్లా బాధ్యులు పసుల బాలరాజు,పట్నం మహేందర్.రడం రజనీకాంత్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తడకపల్లి భూమయ్య బుత్కురి ఆంజనేయులు,గారు,బీసీ సంఘ నాయకులు.రజనీకాంత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారామృతుడు

# కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి. ఏప్రిల్ 4. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఠ% ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు%ఠ% కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులునాగేంద్రము,నాగయ్య,కృష్ణయ్య,బీరప్ప,మల్లేష్, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య చిత్రపటాని పూలమాలు వేసిఘనంగా నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ నాలుగు (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోదు మూరి సత్యనారాయణ పాల్గొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన :- కొదుమూరి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు దూడల కిరణ్ కంచర్ల లింగయ్య బైరీ రవి చట్ట సాయిలు మీసాల శ్రీనివాస్ ఏనుగుల మల్లేష్ ఆవుల శేఖర్ మీసా ప్రవీణ్ వద్దే కుమార్ సార్ నా శివ మీసా సంపత్ మీసా వేణు దొడ్డి కొమరయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొనిఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఎల్లాపూర్ లోకంటిపరీక్ష శిబిరం




**హసన్ పర్తి ఏప్రిల్ 04(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎస్ ఆర్ యూనివర్సిటీ వారి ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు ఏప్రిల్ 1నుండి7 లో భాగంగా 4వరోజు శుక్రవారం ఎల్లాపూర్ గ్రామంలో నీ జడ్ పి హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శరత్ హాస్పిటల్ సహకారంతో కంటి పరీక్ష నిర్వంచినారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రాథమిక కంటి పరీక్ష సేవలు అందించడం శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డా.కె.రవీందర్ అన్నారు. జడ్ పి హెచ్ఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నీ విద్యార్థులు ఆలాగే ఎల్లాపూర్ గ్రామస్థులు ఈ కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవకుల సమర్పణతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందనిఈ కార్యక్రమాన్నిపర్యవేక్షిస్తున్న డా.కె.రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్ పి హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల.సంపత్ ను, స్వచ్ఛంద సేవకుల కృషిని, శరత్ హాస్పిటల్ అందించిన మద్దతును ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డా.కె.రవీందర్ అభినందించారు.

# పాఠశాలలో వడదెబ్బపై అవగాహన



**వాజేడు ఏప్రిల్ 4 మనవార్త**

పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ ఆశ్రమ పాఠశాల పేరూరు నందు విద్యార్థిని,విద్యార్థులకు వడదెబ్బ అంటే ఏమిటి,వడదెబ్బ ఎందుకు వస్తుంది?,వడదెబ్బ నివారణ చర్యలు ఏమిటి?,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రయోగాత్మకంగా చేయవలసిన ప్రథమ చికిత్స గురించి తెలియజేయడం జరిగింది.తలనొప్పి,జ్వరం, కళ్ళు తిరగడం,వాంతులు,వీరేచానాలు,కాళ్లు తిమ్మిర్లు పట్టడం,శ్వాస వేగంగా తీసుకోవడం,మూత్రం పసుపు రంగులో రావడం మొదలగు లక్షణాలు ఉంటే వడదెబ్బ అని గుర్తించి ప్రథమ చికిత్స తీసుకోవాల్సిందిగా తెలియజేయుట, వడదెబ్బ తగలకుండా చేయవలసినవి చేయకూడనివి పనులను గురించి కూడా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ,పి ఎచ్ ఎన్ సంగీత ,ఎఎన్ఎం శకుంతల, ఎచ్ ఎ శ్రీను పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# అండర్ 16 క్రికెట్ పోటీలకు ఎంపికైన యువకులు





**ఇల్లంతకుంట ఏప్రిల్ 04 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలకేంద్రానికి చెందిన దయ్యాల రాంచరణ్,దోమకొండ వినయ్ అనే ఇద్దరు యువకులు గత సంవత్సరం న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో యువకులలో ప్రతిభను కనబరిచేందుకు క్రికెట్ శిక్షణ తరగతులను ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రాజు అధ్యక్షతన నిర్వహించారు.ముందు నుండే ఈ ఇద్దరు యువకులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ఈ నెల 7నుండి 14వ తేదిన బీహార్ లో జరిగే జాతీయ స్థాయి అండర్ 16 క్రికెట్ పోటీలకు వెళ్ళనున్నారు.చిన్నప్పటి నుంచే వీళ్ల ఇద్దరికీ క్రీడలు అంటే ఎంతో మక్కువ,బౌలింగ్ లోను,బ్యాటింగ్ లో రానిస్తూ అంచేలంచెలుగా ఎదుగుతూ అండర్ 16 క్రికెట్ ఆడే స్థాయికి చేరుకున్నారు.ఇకపై కూడా తమను ప్రోత్సహిస్తే పై స్థాయి క్రికెట్ లో కూడా ఆడెందుకు సిద్ధంగా వున్నారని స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రాజు తెలిపారు.

# ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలి



**-రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు..**

**-హన్మకొండకు చేరిన చైతన్య యాత్ర.**

హన్మకొండ జిల్లా ఏప్రిల్ 04(మనవార్త ప్రతినిధి):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న సికింద్రాబాద్ లో జరుగబోయే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర శుక్రవారం హన్మకొండ కు చేరుకుంది. హన్మకొండలోని ఏకశిల పార్కు వద్దకు చైతన్య యాత్ర రాగానే హనుమకొండ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్ స్వాగతం పలికారు.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపుకై కమిటి వెయ్యాలని,ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధముగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం,25 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రజినీకాంత్,కో కన్వీనర్ గణేష్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,జానకి రెడ్డి,జిల్లా ఉద్యమకారులు వంటల మల్లక్క, బరిగెల విజయ, జయ,మోహన్, శ్యామ్,కృష్ణ,వెంకటేష్,కల్లిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన..



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3100 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని మహా మంగళ హారతులను సమర్పించగా భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రదాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# వీధి దీపాలకు ఎల్ఈడి లైట్లు స్టాండ్లు అందజేత..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 04 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో గురు ఆశ్రమం నుండి పాటి మీది హనుమాన్ గుడి వరకు రాత్రివేళలో హనుమాన్ భక్తులు గుడి దగ్గరికి వెళ్లాలంటే రాత్రి వేళలో చీకటిగా ఉన్నందున హనుమాన్ భక్తులకు ఇబ్బందిగా ఉండడం వలన పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు కేతిరెడ్డి నవీన్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే 7ఎల్ఈడి లైట్లు స్టాండ్ లు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖాతాదారు కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేత



**జమ్మికుంట, ఏప్రిల్ 04( మన వార్త ప్రతినిధి ):**

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ప్రమాదభీమ చెక్కు ను ఖాతాదారుని కుటుంబానికి పంపిణీ చేశారు.గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైన తనుగుల గ్రామానికీ చెందిన పైడిపల్లి సురేష్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల భీమా చెక్కును పంపిణీ చేశారు.సురేష్ ఒక ప్రమాదంలో మరణించారు.మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా అతని తండ్రి పైడిపల్లి సమ్మయ్య కు లక్ష రూపాయల భీమా చెక్కును బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ ఖాతాదారులకు ఖాతాదారులకు కనీస డిపాజిట్ నే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏ టీ ఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజలకు నగదు అవసరాలను తీరుస్తుందని చెప్పారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేంధర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏ టీ ఎం, ఏ ఇ పీ ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5,500 తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ ఋణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఈ బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్స్ బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఈ నెల 27న రజతోత్సవ సభకి ఏర్పాట్లు...



**-బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్...**

**-ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ చింతలపల్లి గ్రామం సభకు ఏర్పాట్లు..**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 04(మన వార్త ప్రతినిధి)**

ఈ సందర్భంగా సత్య సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది వస్తున్న సందర్భంగా స్థానిక మండల నాయకులు కార్యకర్తలు సభ స్థలాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నది రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు ఎల్కతుర్తి మండలం కేంద్రం నుండి అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మన మండలంలో ఈ సభ నిర్వహించుకోవడానికి అవకాశం ఉంది అక్కడ మనకు అదృష్టం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు మండల సురేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు దేవేందర్రావు సాంబమూర్తి గౌడ్ రాజేశ్వరరావు అల్ల కొండ రాజు వెంకటేష్ యాదవ్ ప్రేమ్ సాగర్ రావు చదిరం నాగేశ్వర్ బాబు రావు జంగం రాజు వేముల సమ్మయ్య దుగ్యాని సమ్మయ్య ప్రసాద్ చెవుల కొమురయ్య కమలాకర్ రావు సాతూరి చంద్రమౌళి సతీష్ శివాజీ బాబు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ వలి పాషా డెంగు రమేష్ మొగిలి అంబాల రాజ్ కుమార్ స్వామి రావు మోహన్ రెడ్డి రామ్ రెడ్డి యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్ సాంబరాజు నవీన్ రావు కొంగ ప్రవీణ్ సతీష్,ఫుట్కూరి కార్తీక్ మురళి నవీన్ రంజిత్ గౌడ్ అనిల్,రమేష్,భగవాన్ గౌడ్ సందెల నరేష్ అంచనగిరి స్వామి,మహిళా నాయకులు క్రిష్ణ వేణి భాగ్య పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి




**-మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది..**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హనుమకొండ జిల్లా ఏప్రిల్ 04(మనవార్త ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలి ఆ ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు.మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు.ప్రస్తుతం నాలుగు సెంటర్స్ ఏర్పాటు చేసి అక్కడ కావాల్సిన సదుపాయాలు అన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ఇతర మండలాల్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణ పొందుతున్నారో కంప్లీట్ 30 రోజులు వాళ్ళు వదలకుండా ట్రైనింగ్ తీసుకోవాలన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో కుట్టు శిక్షణ కేంద్రాలను మార్చి 8 నాడు సంగెం, గీసుకొండ మండలాల్లో రెండు శిక్షణా కేంద్రాలని ప్రారంభించుకున్నామని అన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో ఫోర్ వీక్స్ లో ఫస్ట్ వీక్ బేసిక్ ట్రైనింగ్ అనేది ఇచ్చారని, ఇందులో నార్మల్ స్టిచ్చింగ్ మిషన్స్ మీద ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత రిమైనింగ్ త్రీ వీక్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అండ్ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ స్టిచింగ్ నుంచి మహిళలకు మాస్టర్ ఫైనర్ల ద్వారా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్ ట్రైనింగ్ ఏదైతే అవసరమో ఆ కంపెనీలో ఉద్యోగం పొందడానికి దానిమీద బేసిక్ ట్రైనింగ్ అండ్ అక్కడ ఉద్యోగం పొందితే ఎలాంటి ఫెసిలిటీస్ ఉంటాయి ఇలాంటి బేసిక్ నాలెడ్జ్ వాళ్లకి ఇచ్చారని పేర్కొన్నారు. సార్ అండ్ ఇది అయిన తర్వాత లాస్ట్ వన్ టు డేస్ వాళ్ళకి అసెస్మెంట్ అనేది తీసుకున్న తర్వాత షార్ట్ లిస్ట్ అయిన పీపుల్ నుంచి ఒక 20 మందిని సెలెక్ట్ చేశారని అన్నారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ వరంగల్ డిఆర్డిఓ లు మేన శ్రీను, కౌసల్యా దేవి, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి..



**-పట్టణ సీఐ రవి..**

**జమ్మికుంట, ఏప్రిల్ 04( మన వార్త ప్రతినిధి):**

వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగివుండాలని పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.పట్టణ సీఐ అధ్వర్యంలో పోలిస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలు, మైనర్ బాలురు డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను పట్టుకొని స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగివుండాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడప రాదని, విద్యార్థులకు మరియు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను ఇవ్వకూడదని హెచ్చరించారు. మైనర్లకు ,విద్యార్థులకు వాహనాలు నడిపే మోటార్ వెహికల్ యాక్ట్ 2019 ప్రకారం 25 వేల జరిమానా మరియు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.